


# గళ్ళ షర్టు

సాయిప్రసాద్

జలజ సిటీబస్సు కోసం బస్‌స్టాప్ దగ్గర నిలబడింది.

సాయంత్రం కాలేజీ వదలగానే బస్సుకోసం పడిగాపులు పడటం ఆమెకు పెద్ద ప్రాబ్లం. ఎందుచేతనంటే ఆ కాలేజీపోకల్లా జలజ వయస్సువారు. పైగా యూవాన పుడుగున్నాడంటే ఇక్కడనించే తల వంచుకుంటుందామె.

అదేరోజ ఎంత వెయిట్ చేసినా ఆ బస్సు వచ్చి చావదు. ఒకవేళ వచ్చినా అందులో ఎక్కడానికి వీలుండదు. పైగా దారివెంట రౌడీవెధవల చూపులు, మాటలు భరించాలి.

జలజ ఆలోచనలను ఆపేస్తూ సిటీబస్సువచ్చి ఆగింది. అంతేగాక సీటు దొరుకుతుందన్న ఆమె ఆశ నిరాశ చేస్తూ వెళ్ళిపోయింది బస్సు.

ఇంకో బస్సు వస్తుందన్న ఆశతో వచ్చి పోయే జనాన్ని చూస్తూ నిలబడింది.

దూరాన్నించి వైపు చూస్తుంటూ వస్తున్న యువకుడు జలజ కంటపడ్డాడు. ముఖం చాలా అందంగా ఉన్నా ఆ ఎత్తు లావు బాగా లేదీలా గున్నాడు. పైపాంటు పైన [illegible] చేసుకున్నాడు. మెడకు ఒక చెక్ కర్చీఫ్ చుట్టాడు. కళ్ళు మత్తుగా ఉన్నాయి.

అతను దగ్గరగా వస్తున్నాడు. దార్లో ఒకరిద్దరు ఎవరితో ఏమిటో అన్నాడు. అనుకున్నట్టే జలజను చూశాడు.

జలజ ఉలిక్కిపడింది. వెంటనే తల వంచేసుకుని అతన్ని చూడనట్టు ప్రక్కకు చూడబోయింది. జలజను చూడగానే అతని ముఖంలో రంగులు మారాయి. పైకిచూస్తూ ఏదో ఆలోచిస్తున్నట్లు జలజ దగ్గరకు పోయాడు. జలజ మనస్సులో ఏదో భయం పట్టుకున్నది. 'ఏమిటి తను దగ్గరికే వస్తున్నాడు. కొంపదీసి మాట్లాడతాడు గా'

అతను జలజ దగ్గరగా వచ్చి ప్రక్కగా నిలబడ్డాడు. ఆమె వంచిన తల ఎత్తలేదు. కొంచెం సేపయింది. అతను కదల్లేదు. బస్సుకోసం అన్నట్లుగా తలెత్తి రోడ్డువైపు చూస్తూ అతన్నోసారి చూసింది. ఆమె తన్ను చూడగానే అతడు నవ్వుతూ చూశాడు. చిరునవ్వుతో ఆమె తల వంచేసుకున్నది.

జలజ గుండెల్లో రాయి పడింది. ఇప్పుడేం చేయాలి సిటీబస్సు వస్తుందో రాదో! నడిచిపోతే అరగంటలో ఇల్లు చేరవచ్చు. ఆమె వడి వడిగా ఇంటివేపు అడుగులు వేయసాగింది.

అతడు ఆమెను వెంబడించాడు.

ఆమె చాలా దూరం నడిచి వెనక్కి తిరిగి చూసింది. అతను మెడలోని చెక్‌కర్చీఫ్ సరి చేసుకొంటూ ఆమెనే చూస్తూ వెంబడిస్తున్నాడు.

ఆమె మళ్ళీ కదిలింది. కావాలనే ఈసారి దారి మార్చుకుని నడవసాగింది. ఒక చిన్న షాపు దగ్గర ఆగి వెనక్కి తిరిగి చూసింది. అతడు లేడు. దారి రోడ్డంతా వెతికి చూసింది. అతను ఎక్కడా కనిపించలేదు. 'అమ్మయ్య' అనుకుని ముందుకి సాగింది. పాపం అతనిదారిన అతడు పోతుంటే తనేమేమో అనుకుంది. అనుకుంటుండగానే తన

కంటే ముందు. లైటు స్తంభం దగ్గర సిగరెట్ కాలుస్తూ తనవైపు నవ్వుతూ చూస్తూ నిలబడి ఉన్న గోవర్ధన్ తను కనిపించాడు. ఎంతో ధైర్యంతో నడుస్తున్న ఆమెలో మళ్ళీ భయం ఆవరించింది.

జలజకు ఒక అయిడియా తట్టింది. వెంటనే ఒక రిక్షా పిలిచి ఇంటికి పోనియ్యమన్నది. వెంటనే అతనూ ఒక రిక్షా ఎక్కి జలజను వెంబడించాడు. ఆమెకీసారి కోపం వచ్చింది.

'ఏమనుకుంటున్నాడు? తనంటే తెలియదు లాగుంది. తన అన్నయ్య రాజశేఖరం ఒక పెద్ద లాయరు. తను చెప్పిందంటే క్షణంలో ఈ కృష్టుని కటకటాల వెనుక ఉంచెయ్యగలదు. ఇంత పెద్ద పట్నంలో ఎవరూ దొరకనట్లు నా వెనకే పడాలా?

అతను నవ్వుతున్నాడు.

ఇల్లు వచ్చేసింది. ఇంటి గుమ్మం దగ్గర జలజ అన్నయ్య నిలబడివున్నాడు. జలజ రిక్షా దిగి 'ఏమిటే ఆలశ్యమైంది' అని అడుగుతున్న అన్నయ్య మాటలు వినిపించుకోకుండా కృష్ణుడి కోసం వెనక్కి తిరిగింది.

కృష్ణుడు కూడా సరిగ్గా తన వెనకే రిక్షా దిగాడు. జలజ కళ్ళు ఎఱ్ఱబడ్డాయి. జరిగిందంతా రాజశేఖరంతో చెప్పెయ్యాలని అనుకుంటూండగానే.

'హల్లో రాజా' అంటూ అతను తన అన్నయ్యను పలకరించాడు. రాజశేఖరం కూడా చెల్లెలు మాట మరచిపోయి ఆనందాశ్చర్యాలతో అతన్ని కౌగిలించుకొని లోపలికి తీసికెళ్ళాడు.

జలజ ఆశ్చర్యానికి అంతులేదు. వెంటనే తన గదిలోకి వెళ్ళి పుస్తకాలు రాక్‌లో పెట్టి ప్రక్క గదిలో రాజశేఖరం స్నేహితుడితో మాట్లాడే మాటలు వినసాగింది.

'సారీ గోపీ! నిన్ను రమ్మని వ్రాశానే గాని అడ్రసు మర్చిపోయాను.'

'ఆ మంచిపని చేశావులే. నే ఇల్లు కనుక్కోడానికి చచ్చాననుకో. అదృష్టవశాత్తు దార్లో నీ చెల్లెలు కనబడింది. మొదట్లో గుర్తుపట్టలేకపోయాను. చిన్నప్పటికీ ఇప్పటికీ చాలా మారిపోయిందే. ఆమె వెంబడిపడి నీ దగ్గరికి చేరాను' గోపీనాథ్ గళ్ళషర్టు విప్పి గోడకు తగిలించాడు.

"అబ్బ నీ సిస్టర్‌కు భలే భయమోయ్ ఎంత పలుకరిద్దామనుకున్నా చూడదే. అసలు తలైనా ఎత్తదే. ఏమనుకుందో! పాపం నేనొక రౌడీ వెధవననుకుని వుంటుంది.'

రాజశేఖరం నవ్వాడు.

'సరి నీ కృష్టుడు. మెడకు కర్చీఫ్ చూసి ఎవరైనా నిన్ను దాకరసుకుంటాడా? ... ఇంతకీ నీకు నా చెల్లాయి నచ్చిందా?'

ఆ మాటకు గోపీనాథ్ నవ్వాడు. సోప్ టవల్ తీసుకుని బాత్‌రూముకేసి వెళుతూ అన్నాడు.

"ఇంత జరిగిన తర్వాత అసలు నీ చెల్లెలికి నచ్చుతానా అన్న భయం పుడుతుంది.'

రాజశేఖరం కూడా పెద్దగా నవ్వేడు. గోపీనాథ్ బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. రాజశేఖరం బయటికి వచ్చాడు.

తలుపు చాటున ఉన్న జలజ వాళ్ళ మాటలు యిక వినలేకపోయి సిగ్గుతో కందిన చెక్కిళ్ళు ఎదురుగా గోడకు కట్టిన కృష్ణుడ్ని చూస్తుంటే ఎఱ్ఱబడ్డాయి.

వెంటనే లోపలికి పరిగెత్తింది కాఫీ తేవడానికి.

★

# సమరవీరుడు రాయన్న

(41 వ పేజీ తరువాయి)

సైనికులతో కృష్ణానది ఆవలిని చుట్టుముట్టారు. అది పసిగట్టిన రాయన్న అక్కడినుండి చాకచక్యంగా తప్పుకొని కృష్ణానది లోతున ముట్టడిస్తాడు. ఆంగ్లేయుల్ని, వారికి తోడై నిల్చిన దేశద్రోహుల్ని హతమార్చి, కోశాగారాల్ని దోచుకొని, పర్వత ప్రాంతాల్లోకి మెరుపులా విచ్చిన్నమవుతూ వరసం తెలియకున్న శక్తులను వెంటేసుకు పడ్డారు. ఇలా యుద్ధంలో ఆరితేరిన రాయన్న ప్రజ్ఞకు ఆంగ్లేయులు చలించిపోయారు.

యుద్ధం, శౌర్యధైర్యంవల్ల ప్రయోజనం లేదని గ్రహించిన ఆంగ్లాధికారులు మాయోపాయంచే రాయన్నను బంధించాలని నిశ్చయించుకున్నారు. దానికి కావల్సిన సర్వశక్తి సంపత్తంతా ప్రభుత్వం సమకూర్చగలదని వాగ్దానం కూడా ఇవ్వబడింది. కృతజ్ఞతాపూర్వకంగా సంతోషించారు దేశభక్తితో చేయగా కాక, దేశద్రోహ ఆవేశ, ద్వంద్వ సిద్ధాంతాల్ని. విభజించి జయించే పాలనాయుక్తి ఎప్పుడు ఆంగ్లేయులకు మామూలే.

ఆ వంచనా కార్యక్రమంలో సంగోల్లి గ్రామ పెద్దలైన యిద్దరు బలిష్ఠుల్ని ఎన్నుకొన్నారు. స్వాతంత్ర్యభావాల్ని వ్యక్తపరుస్తూ, దేశభక్తిగీతాల్ని ఆలాపిస్తూ, రాయన్నతో దేశమాత సేవచేయాలనే ఆకాంక్షను బయల్పరుస్తూ రాయన్నవద్ద సామాన్య యోధుల్లా చేరుతారు. అంతకు ముందు వచ్చిన స్వాతంత్ర్యయోధుల మాదిరిగానే వీళ్ళనుకూడా అనుమానించక రాయన్న స్వీకరిస్తాడు. పైగా తన గ్రామస్థులవడం వలన మరీ నమ్మకం కుదిరింది. కాని వారు గోముఖ వ్యాఘ్రాలని రాయన్న కేం తెలుసు?

కొద్ది రోజుల్లో రాయన్నకు అనేక సేవలు చేస్తూ అతని మనసు చూరగొన్నారు. వీరు మిక్కిలి రాయన్నకు అంగరక్షకులైనవారిలో పరమమిత్రులని నెరపారు. అది 1830 వ సంవత్సరం. ఏప్రియల్ నెల చివరివారం. అది కిత్తూరురాజ్య స్వాతంత్ర్య

> దుఃఖం
>
> దుఃఖమనే వస్తువు
> అభావం కాదు.
> సుఖమువలె దుఃఖాన్నికూడా
> మనం నిశ్చయంగా అనుభవించవచ్చు.
>
> — శరత్ చంద్రుడు

దాపుడా ఎవరికి ముప్పు వస్తుందని ఎవరికి తెలుసు? మామూలుగా అలవాటు ప్రకారం రాయన్న పరిసర ప్రాంతాల్లోని సరస్సులో స్నానం చేయడానికి బయలుదేరాడు. సరస్సుకు అతనితోపాటు వెళ్ళిన అనుయాయులు తలలువంచి ఆ రోజు మిన్నకున్నారు. వారికి దుస్తుల్ని, ఖడ్గాన్ని అప్పగించి సరస్సులోకి అనుగమించాడు స్వాతంత్ర్య యోధుడు. అవును, గ్రహించుకొద్దిక్షణాంతర్వాత, జయసంద్రుని వారసులైన రంగోలి గ్రామస్థులిద్దరు సరస్సును సమీపించి, రాయన్నను వెనుకగా బంధించారు. ఆయుధపాణులైన వంచకులువీరు. నిరాయుధుడై వీరుడైనా ఉన్న దేశభక్తుడాయన. పైగా వెన్నుపోటు. రాయన్న కేకవేసే అవకాశంకూడా లేకుండా నోటిలో గుడ్డలు కుక్కారు. అన్నివిధంగా బంధించిన వంచకులు, తమ అశ్వాలపై రాయన్నను తీసుకుని ధార్వాడ చేరారు.

స్నానంకోసం వెళ్ళిన వీరుడు తిరిగి రాకపోవడం గ్రహించి, సరస్సుకు వచ్చారు ముఖ్యానుచరులు. అప్పటికే జరగవలసిన అనర్థం జరిగిపోయింది. తమ దుస్థితికి తమ బాధ్యతారాహిత్య ప్రవర్తనకు విలపించారు. తమ గణనాయకుని రక్షించుకోలేక, ఆ దుర్వార్తను తోటివారికి చెప్పలేక అక్కడికక్కడే ఆత్మహత్యచేసుకొని మరణించారు ఆ అభిమాన ధనులు.

రాయన్న విచారణ ఎనిమిది నెలలు సాగింది. ధార్వాడ ఆంగ్ల న్యాయాధికారి రాయన్నకు మరణశిక్ష విధిస్తాడు. మరణశాసనం విధించినా రాయన్న ముఖవ్యక్తిత్వదీప్తిని శ్లాఘించకుండా వుండలేకపోయాడు తన తీర్పులో. "నేను చూసిన అత్యంత సాహసి ఎందరిలోనూ మొదటివాడు రాయన్న" అంటాడు ఆంగ్ల న్యాయాధికారి.

రాయన్న, తెలుగు వీరుడగు హంపన్న కోవకు చెందినవాడు, పరమ ధీశాలి. నందిగడ్‌లో రాయన్నను ఉరితీయబడ్డ చోటున నేడొక పెద్ద వృక్షం నిత్యశివ ప్రతీకమా అన్నట్లు, రాయన్న శాశ్వత దేశభక్తికి నిదర్శనంగా నిల్చివుంది.

★